TELANGANA CAPITAL
# తెలంగాణ క్యాపిటల్
నిజం.. నిజాయితీ.. నిబద్ధత
TELANGANA CAPITAL NEWS
www.telanganacapitalnews.com
హైదరాబాద్ | సంపుటి : 1 సంచిక: 47 | బుధవారం, మే 29, 2024 | కంప్లిమెంటరీ కాపీ | పేజీలు : 4

## ఎన్టీఆర్ దార్శనిక నేత: మోదీ



న్యూఢిల్లీ: దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఎంతో దార్శనికత గల నాయకుడని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా ఆయన ఎక్స్ (ట్విటర్) వేదికగా స్మరించుకున్నారు. 'ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుణ్ణి స్మరించుకుంటున్నాం. తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడైన ఆయన.. ఎంతో దార్శనికత గల నాయకుడు. సినీ, రాజకీయ రంగాలకు ఎన్టీఆర్ చేసిన సేవలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. తెరపై ధరించిన పాత్రలను, ఆయన నాయకత్వ పటిమను ప్రజలు ఇప్పటికీ తలచుకుంటారు. ఎన్టీఆర్ కలలుగన్న సమాజం కోసం మేము నిరంతరం పని చేస్తాం' అని మోదీ పేర్కొన్నారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అడ్డదారులే

తన అధికారం కోసం ప్రజల ఆకాంక్షలు బలి ప్రజల ఉద్యమంతో అధికారం..వారినే అణచివేసిన వైనం కెసిఆర్ అండ్ కో తప్పులకు శిక్షలు పడితేనే ప్రజల్లో విశ్వాసం

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ళవుతున్నది. పదేళ్ళ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించిందేమిటి? జరిగిన పరిణామాలేమిటి అన్నది గమనిస్తే..కెసిఆర్‌కు అధికారం కోసం ప్రజలు త్యాగం చేశారు. తన అధికారం కోసం కెసిఆర్ ప్రజలను బలిచేశారని విశ్లేషించుకోవాలి. తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన ఉద్యమాలు, ఉద్యమాల్లో పాల్గొన్న ప్రజలు, వారి ఆశలు గల్లంతయ్యాయి. ఓ కుటుంబం స్వార్థం కోసం ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కారు. తెలంగాణ రాష్ట్రం 2014 జూన్ 2వ తేదీన ఏర్పడినప్పటి ఉత్సాహం, సంతోషం అన్ని వర్గాలకు ఎన్నో ఆశలు కల్పించింది. అయితే టిఆర్ఎస్ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కరిమింగిన వెలగపండులా మారి ప్రజలను మోసం చేసింది. చేపల పెంపకం, గొర్రెల పెంపకం వంటి పథకాలతో కులాలవారీగా కులవృత్తుల అభివృద్ధి పేరుతో చేసిన మోసం అంతా ఇంతాకాదు. విద్యావంతులకు ఉపాధి కల్పించలేకపోయారు. పదేళ్ళలో విద్యావంతులు, నిరుద్యోగులు ముప్పై లక్షలు పెరిగారు. నూతన ఉద్యోగాల కల్పనతో కనీసం 5 లక్షల మంది విద్యా వంతులకు ఉపాధి కల్పించడం సాధ్యమే అయినా దానిని పక్కన పెట్టి వారిని మోసం చేశారు.





## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత



2వ పేజీలో...

**ఇద్దరు నిందితుల అరెస్ట్..**
**5.5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలు స్వాధీనం..**
**పట్టుబడ్డ విత్తనాల విలువ 16,50,000**
**వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాస్**

మంచిర్యాల: మంచిర్యాల జిల్లా చెన్నూరులో మంగళవారం టాస్క్ ఫోర్స్ పోలీసులు నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్నారు. రామగుండం కమిషనర్ శ్రీనివాస్ నకిలీ పత్తి విత్తనాలకు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు.



## తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు

ఇక్కడ రాచరిక వ్యవస్థకు తావు లేనేలేదు
తెలంగాణ పోరాటం స్ఫురించేలా చిహ్నం
రాష్ట్రగీతం రూపకల్పన బాధ్యతలు అందెశ్రీకి అప్పగింత
మీడియాతో చిట్‌చాట్‌లో సిఎం రేంవత్ రెడ్డి

న్యూఢిల్లీ, : తెలంగాణలో రాచరిక వ్యవస్థకు తావులేదని, తెలంగాణ అంటే త్యాగాలు, పోరాటాలని, తెలంగాణ పోరాటాలు, చిహ్నాలు, తెలంగాణ తల్లి, గీతం స్ఫురించేలా తెలంగాణ చిహ్నాం ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యతలు కవి అందెశ్రీకి ఇచ్చామని, అందెశ్రీ ఎవరిని ఎంచుకుని గేయ రూపకల్పన చేస్తారనేది ఆయన ఇష్టమన్నారు. ఏ సంగీత దర్శకుడిని పెట్టి గేయ రూపకల్పన చేయాలనేది తనపనికాదన్నారు. రాష్ట్ర గేయ రూపకల్పన బాధ్యత అంతా అందెశ్రీ దేనని, తెలంగాణ చిహ్న రూపకల్పన నిజామాబాద్ వ్యక్తికి ఇచ్చామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసిన ఢిల్లీ హైకోర్టు..



**ఢిల్లీ:** ఎమ్మెల్సీ కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం పాలసీ కేసులో కవిత ఈడీ, సీబీఐ కేసుల్లో బెయిల్‌ను కోరారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. కవిత తరఫున న్యాయవాది వానదలు వినిపిస్తూ.. విచారణ సమయంలో దర్యాప్తు సంస్థలకు ఆమె సహకారం అందిస్తున్నారన్నారు. అయితే, కవితకు బెయిల్ ఇవ్వొద్దని ఈడీ, సీబీఐ వాదనలు వినిపించాయి. బెయిల్ ఇస్తే సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం ఉందని పేర్కొన్నాయి. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అక్రమ సొమ్ము నేరుగా కవితకు చేరిందని ఈడీ వాదించింది. కేసులో కవిత కీలక పాత్రధారి అని.. ఇందుకు వాట్సాప్ చాట్, ఇతర ఆధారాలు ఉన్నాయని పేర్కొంది. కవిత తరఫున న్యాయవాది నితీష్ రాణా కౌంటర్ వాదనలు వినిపించారు. కేసులో బుచ్చిబాబును నిందితుడిగా చేర్చకపోవడం.. అరెస్టు చేయకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. బుచ్చిబాబు స్టేట్‌మెంట్లు కోర్టు పట్టించుకోవద్దని.. ఆగస్టు 2023 తర్వాత ఎలాంటి కొత్త సాక్ష్యాలు ఈడీ చూపించలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సాక్ష్యాల ధ్వంసం చేసిన సమయంలో ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు.

కవిత తన ఫోన్లు పని మనుషులకు ఇచ్చారని.. రూ.190 కోట్ల అక్రమ సొమ్ము చేరిందన్న ఈడీ వాదనలో నిజం లేదన్నారు. దీనిపై ఎలాంటి సాక్ష్యాలు ఈడీ చూపలేదన్నారు. కవిత అరెస్ట్ విషయంలో సీబీఐ చట్ట ప్రకారం నడుచుకోలేదని.. కవిత అరెస్ట్‌కు సీబీఐ కారణాలు చెప్పలేదని పేర్కొన్నారు. ఈడీ వాదనలు వినిపిస్తూ.. కవిత ఈడీకి ఇచ్చిన ఫోన్ల డేటాను ఫార్మాట్ చేసినట్టు ఫోరెన్సిక్ నివేదిక ఇచ్చిందని పేర్కొంది. సూర్యాస్తమయానికి ముందే కవితను అరెస్టు చేశామని.. ట్రాన్సిట్ రిమాండ్ అవసరం లేదని.. గోప్యత హక్కును భంగపరచలేదని ఈడీ వాదించింది. ఇరువర్గాల వాదనలను విన్న కోర్టు బెయిల్ పిటిషన్ నిర్ణయాన్ని రిజర్వ్ చేసింది.

## ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమే

అయిదు నెలల పాలనలోనే సంక్షోభంలో రైతాంగం
సాగునీరు నుంచి విత్తనాల వరకు ఇవ్వలేని ప్రభుత్వం..
వ్యవసాయ అధికారులతో సమీక్షకు డిమాండ్ ..
మాజీ మంత్రి కెటిఆర్



2వ పేజీలో...

హైదరాబాద్ : అదిలాబాద్‌లో రైతుపై లాఠీచార్జి చేసిన ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు . తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రంలో రైతన్నల పైన దాడులు జరుగుతుంటే ముఖ్యమంత్రి ఇతర రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం, ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉండడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతన్నల సమస్యలను పట్టించుకోవాలని ముఖ్యమంత్రికి సూచించారు. రైతన్నల పైన లాఠీచార్జ్ చేసిన అధికారుల పైన కేసులు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం దాడులు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు.

## రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు



2వ పేజీలో...

ఎన్టీర్‌కు నివాళి అర్పించిన తనయుడు బాలకృష్ణ

హైదరాబాద్, : తెలుగువారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని, ఎన్టీఆర్ పథకాలనే అందరూ అవలంబిస్తున్నారని నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. దివంగత నటుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు తెలుగు రాష్ట్రంలో ఘనంగా జరుగుతున్నాయి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయన అభిమానులు, టీడీపీ నేతలు నివాళులర్పిస్తున్నారు. నందమూరి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఘనంగా ఎన్టీఆర్‌కు అంజలి ఘటించారు. ఎన్టీఆర్ ఘాట్ వద్ద తన తండ్రికి నివాళులు అర్పించిన బాలయ్య.. మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ అంటే ఒక శక్తి.. తెలుగువారి ఆరాధ్యదైవం.

## ఆకతాయిల బెదిరింపు కాల్‌గా గుర్తింపు



## ప్రజాభవన్‌ను పేల్చేస్తాం

హైదరాబాద్: హైదరాబాద్ బేగం పేటలోని ప్రజాభవన్‌కు బాంబు బెదిరింపు కాల్ కలకలం రేపింది. కాసేపట్లో ప్రజా భవన్ పేలిపోతుందంటూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు మంగళ వారం ఓ దుండగుడు ఫోన్ చేసి బెదిరించాడు. దీంతో అప్రమత్తమైన పోలీసులు బాంబు స్క్వాడ్‌తో తనిఖీలు చేపట్టారు. ప్రజాభవన్‌లో ఎక్కడా బాంబు దొరకకపోవడంతో అది ఫేక్ కాల్‌గా గుర్తించారు. ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు ఫోన్ చేసిన వ్యక్తిని పట్టుకునేందుకు గాలింపు చేపట్టారు. చివరికి ఆ కాల్ ఆకతాయిల పనిగా గుర్తించారు. ఫేక్ ఫోన్ కాల్‌పై మంత్రి సీతక్క స్పందించారు. తాము ప్రజలకు స్వేచ్ఛగా ప్రజాభవన్‌లోకి వచ్చే అవకాశం ఇస్తే ఇలాంటివి జరుగుతున్నాయన్నారు. ఎవరైనా రావొచ్చని తాము ప్రజాభవన్ గేట్లు ఓపెన్ చేసి పెడుతున్నామని అన్నారు. కొందరు కావాలనే ఇలాంటి కాల్స్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలు తాము కష్టాలను చెప్పుకునేందుకు ప్రజాభవన్‌లోకి అందర్నీ అనుమతిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం చెకింగ్ జరుగుతోందని.. వాస్తవాలు తెలుస్తాయని సీతక్క వ్యాఖ్యానించారు.

# మళ్లీ పెరిగిన బంగారం ధరలు



## తగ్గినట్లే తగ్గి మరోమారు పరుగులు

హైదరాబాద్, : బంగారం కొనుగోలు దారులకు షాకింగ్ న్యూస్. గత వారం రోజులుగా కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి ధరలు.. మళ్లీ పెరుగుతున్నాయి. వరుసగా రెండోరోజు బంగారం ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం (మే 28) 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై రూ.200 పెరగ్గా.. 24 క్యారెట్లపై రూ.220 పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,850గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.72,930 వద్ద కొనసాగుతోంది. తెలుగు రాష్ట్రాల్లో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,930గా నమోదైంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.67,000గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.73,080గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. బెంగళూరు, కోల్‌కతా, కేరళలలో 22 క్యారెట్ల ధర రూ.66,850 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.72,930గా నమోదైంది. మరోవైపు నేడు వెండి ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో వెండిపై ఏకంగా రూ.3,500 పెరిగింది. ఈరోజు బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.96,500గా ఉంది. మంగళవారం ఢిల్లీలో కిలో వెండి ధర రూ.96,500 కాగా.. ముంబైలో రూ.96,500గా ఉంది. చెన్నైలో కిలో వెండి రూ.1,01,000లుగా నమోదవగా.. అత్యల్పంగా బెంగళూరులో రూ.93,250గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో కిలో వెండి ధర రూ.1,01,000లుగా నమోదైంది.

# తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**ఘనంగా ఎన్టీఆర్ 101వ జయంతి**

**తెలుగుజాతికి గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్**

**కోదాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఓరుగంటి ప్రభాకర్**

ప్రజా క్రాంతి సూర్యాపేట జిల్లా, మే 28:తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ 101వ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఓరుగంటి. ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని,బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి సినీ రంగం, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల ఆదర అభిమానాలు పొందడంతో పాటు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని, తెలుగుజాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మహనీయుడని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. అనంతరం వారి



చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జనపనేని. కృష్ణారావు, రాష్ట్ర రైతు సంఘం నాయకులు కొల్లు. వెంకటేశ్వరరావు, ముంద్రా. మల్లికార్జున్, వేమూరి. సురేష్,యర్ర.లక్ష్మీనారాయణ, మైక్. నాగుల్, గౌను. శ్రీనివాస్ గౌడ్, రంగాచారి, అప్పారావు, టేకుమట్ల. దుర్గారావు, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ తో సెటిల్మెంట్లు

హైదరాబాద్, : తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు అనేక మలుపులు తిరుగుతోంది. తాజాగా అరెస్ట్ అయిన తెలంగాణ ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీ భుజంగరావు నేరాంగీకార ప్రకటనలో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారి ఫోన్లను ట్యాప్ చేసినట్లుగా భుజంగరావు అంగీకరించారు. ?విపక్ష నేతలు, విద్యార్థి నేతలు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశారని.. ప్రతిపక్ష నేతల కుటుంబ సభ్యుల ఫోన్లు, వాహనాలపై నిఘా పెట్టారని వెల్లడయింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలోనూ, మూడు ఉప ఎన్నికల్లోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగిందని భుజంగరావు పోలీసులకు తెలిపారు. బీజేపీ, కాంగ్రెస్ మద్దతుదారుల ఫోన్లు ట్యాప్ చేశారని .. అక్టోబర్‌లో ఎన్నికల సంఘం రాధాకిషన్‌రావుతో పాటు పలువురిని బదిలీ చేసింది. ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నేతల ఆదేశాల మేరకు రెండు ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకుని టాస్క్‌ఫోర్స్ వాహనాల్లో తీసుకెళ్లారని భుజంగరావు తెలిపారు. స్థిరాస్తి వ్యాపారి సంధ్యా కన్వెన్షన్‌కు చెందిన శ్రీధర్ రావును రూ. 13 కోట్ల విలువైన ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేయాలని ఒత్తిడి చేశారని ఆవె అంగీకరించకపోతే క్రిమినల్ కేసులలో వేధించామని భుజంగరావు తెలిపారు. కామారెడ్డిలో కేసీఆర్ పోటీ చేసినందున ప్రత్యేక ఏర్పాట్లు చేశామని.. బీజేపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి, రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డిలపై ప్రత్యేక నిఘా పెట్టామని భుజంగరావు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తులు, న్యాయవాదుల ఫోన్లు ట్యాప్ చేశామని.. కేటీఆర్ ను విమర్శించిన వారందరి ఫోన్లు ట్యాప్ చేశారని తెలిపారు. అప్పటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు బీజేపీలో చేరేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫోన్లను ట్యాప్ చేశారని రాధాకిషన్ రావు తెలిపారు . రోహిత్‌రెడ్డితో పాటు కొంత మంది బీజేపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు పైలట్ రోహిత్‌రెడ్డి నుంచి సమాచారం అందుకున్న కేసీఆర్ ఆదేశాల మేరకు మొయినాబాద్ ఫాంహౌస్‌కు చర్చల నిమిత్తం వచ్చిన మధ్య దళారీపై దాడులు నిర్వహించి పట్టుకున్నామని రాధాకిషన్ రావు తెలిపారు. రు. ఎమ్మెల్యే కొనుగోళ్ల కేసులో బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేయాలని మాజీ సీఎం కేసీఆర్ ఆదేశించారు. బీఎల్ సంతోష్‌ను అడ్డుకుని కవితను మద్యం స్కాం నుంచి తప్పించాలని పథకం పన్నారని తెలిపారు. బీఎల్ సంతోష్‌ను అరెస్ట్ చేసేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమవడంతో కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారని రాధాకిషన్ రావు తెలిపారు. బీజేపీ ప్రతిష్టను దిగజార్చేందుకు మాజీ సీఎం కేసీఆర్ కుట్ర పన్నారని, ఈ వ్యవహారంలో ఓ సీనియర్ పార్టీ కార్యకర్త పేరును బయటపెట్టారని, తన ఎమ్మెల్సీ కూతురిని మాజీ డీసీపీ మోసం చేశారంటూ మాజీ డీసీపీ వెల్లడించిన విషయాలు ఇప్పుడు బట్టబయలయ్యాయని బీజేపీ నేత సుభాష్ ఆరోపించారు. ఇప్పుడు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తనకు బెయిల్ వచ్చేలా బీజేపీతో డీల్ కుదుర్చుకోవాలని కవిత భావించారని సుభాష్ తెలిపారు. అప్పటి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం తన రాజకీయ ప్రత్యర్థులపై పోలీసు అధికారులను దుర్వినియోగం చేసిందని ఆరోపించిన సుభాష్, మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేతపై ఇన్ని ఆరోపణలు వచ్చినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బీఆర్ఎస్-కాంగ్రెస్‌ల మధ్య పొత్తు ఉందని తేలిందని ఆరోపించారు.

## రాయితీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

తుగ్గలి: మండల వ్యాప్తంగా రైతులకు ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తనాలను మంగళవారం రోజున మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవో పవన్ కుమార్ మాట్లాడుతూ తుగ్గలి మండలానికి 2450 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ వేరుశనగ విత్తనా లను కేటాయించగా వాటిని రైతులకు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు.రైతులను దృష్టిలో ఉంచుకొని వేరుశనగ విత్తనాలు కొరత ఉండడంతో మరో 2000 క్వింటాళ్ల కే6 రకం వేరుశనగ విత్తనాలు కావాలని ఉన్నత అధికారులను కోరినట్లు ఏవో పవన్ కుమార్ తెలియజేశారు. ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు రాగానే రైతులకు వేరుశనగ విత్తనాల కొరకు టోకెన్లను జారీ చేసి పంపిణీ చేస్తామని ఏవో పవన్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ స్రవంతి,వీఏఏ లోహిత్ కుమార్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు

మొదటిపేజీ తరువాయి...

సాధారణ రైతు కుటుంబంలో పుట్టి సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా, అలాగే రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడు. ఇప్పుడంతా ఎన్టీఆర్ తీసుకొచ్చిన పథకాలనే అవలంబిస్తున్నారు. చదువుకి ఆయన ఎంత ప్రాధాన్యత ఇచ్చారో అందరికీ తెలుసు. సినీ రంగంలో మకుటంలేని మహారాజుగా ఉన్న సమయంలోనే రాజకీయాల్లోకి వచ్చి.. అక్కడ కూడా పెనుమార్పుని తీసుకొచ్చారు. తెలుగుజాతి ఆత్మగౌరవాన్నిచాటి చెబుతూ..

సామాన్య ప్రజలలో సైతం రాజకీయ చైతన్యం తీసుకొచ్చారు. ఎందరినో ఆయన రాజకీయాలలోకి తీసుకొచ్చారు. ముఖ్యంగా అధికారానికి దూరంగా ఉన్న బడుగు, బలహీనవర్గాలకు పదవులు ఇచ్చి.. ఎంతగానో ప్రోత్సహించారు. ఎన్నో సంస్కరణలు, మరెన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయనకే సొంతం.

పార్టీ నాయకులతో కలిసి తన తండ్రికి నివాళులర్పించిన బాలకృష్ణ.. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనమని, నవరసాలకు అలంకారమని చెప్పారు. ఆ మహానుభావుడు నటకు విశ్వవిద్యాలయమని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తిని ఎంతోమంది అందిపుచ్చుకున్నారని వెల్లడించారు. తెలుగు వారి ఆరాధ్యదైవం ఎన్టీఆర్ అని, రాజకీయ చైతన్యం తీసుకొచ్చిన మహనీయుడని పేర్కొన్నారు. నాన్నగారి స్ఫూర్తితో మరింతగా ప్రజలకు సేవ చేస్తాం' అని నందమూరి బాలకృష్ణ చెప్పుకొచ్చారు.

## నకిలీ విత్తనాల నియంత్రణకు టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి

పెద్దపల్లి:జిల్లాలో నకిలీ విత్తనాలు నియంత్రణకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ బృందం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి మంగళవారం తెలిపారు. నకిలీ విత్తనాల నియంత్రణ కోసం సహాయ వ్యవసాయ సంచాలకులు పెద్దపల్లి విత్తన ధ్రువీకరణ అధికారి మంథని పోలీసు అధికారులతో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, వీరు 24 గంటల పాటు అందుబాటు లో ఉంటారని, రైతులు ఎవరైనా బిజి-3, హెచ్.టి ప్రతి విత్తనాలు రాత్రి వేళల్లో గ్రామాల్లో తిరిగి అమ్మే విత్తనాలు గురించి సమాచారం తెలిస్తే టాస్క్ ఫోర్స్ అధికారులు పెద్దపల్లి సహాయ వ్యవసాయ సంచాలకులు యం శ్రీనాథ్7288894148, కరీంనగర్ విత్తన ధ్రువీకరణ అధికారి యం కిషోర్ కుమార్ 7288879669, మంథ ని అసిస్టెంట్ సబ్ఇన్ స్పెక్టర్ పి. మల్లయ్య 9440461918 ఫోన్ నెంబర్ లకు సమాచారం అందించాలని, అధికారులకు సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడును, నకిలీ విత్తనాలు అరికట్టడంలో ఎవరైనా తమకు తెలిసిన సమాచారం ఉంటే అందించి రైతు సంక్షేమానికి తోడ్పడగలరని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పదేళ్ల పాలనలో అన్నీ అడ్డదారులే

ఉద్యోగం దొరికితే పెళ్లి చేసుకుంటామని లక్షలాది మంది పెళ్లిళ్లు వాయిదాలు వేసుకున్నారు. భూమి లేనివారికి మూడు ఎకరాల భూమి కొని ఇస్తామని చెప్పి అలా చెప్పలేదని కెసిఆర్ స్వయంగా బుకాయించారు. మామూలుగా ప్రభుత్వం నడిపినప్పటికీ ఆరు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేయడం జరిగింది. తెలంగాణలోని కోటి కుటుంబాలపై గత పదేళ్ళలో గత ప్రభుత్వం ఆరు లక్షల చొప్పున అప్పు మీద వేసింది. దీనికి కట్టే కిస్తులు, వడ్డీ బిసి, ఎస్‌సి, ఎస్‌టి వర్గాలకు కేటాయించిన బ్జడెట్‌కన్నా ఎక్కువైపోయింది. కాళేశ్వరం ప్రాజెక్టు వినియోగంలోకి రాకుండానే అసలు, వడ్డీలు కట్టవలసి వస్తున్నది. డబుల్ ఇళ్ల పేరుతో దగా చేశారు. తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎవరిని కలవాలో తెలియని అగమ్యగోచర పరిస్థితి గత ప్రభుత్వంలో కొనసాగింది. మంత్రులకు, ఎంఎల్‌ఎలకు అధికారాలు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి ఎవ్వరికీ అందుబాటులో లేకుండా పోయారు. అలా పరిపాలన కుంటుపడింది. సెక్రటేరియేట్‌కు రాని ముఖ్యమంత్రిగా కెసిఆర్ భారత దేశంలోనే పేరు తెచ్చుకున్నారు. అన్నింటికి మించి అధికారం కోసం అడ్డదారులు తొక్కారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యవస్తను దెబ్బతీసారు.

అయినా బుద్ధి కలగడం లేదు. తప్పులను ఒప్పుకోవడం లేదు. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో రోజురోజుకో కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అప్రూవర్‌గా మారిన మాజీ డీసీపీ రాధాకిషన్ రావు వాంగ్మూలంలో సంచలన విషయాలు బయటకు వస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందిగా మారిన వ్యక్తుల ఫోన్ల పై నిఘా పెట్టినట్లు ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్ రావు తన వాంగ్మూలంలో ఒప్పుకున్నట్లు అధికారులు ప్రకటించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మీడియా యజమానులకు కూడా వదల్లేదని తెలిపారు. కీలక ఛానళ్ల యజమానుల ఫోన్లు సైతం ట్యాప్ చేసినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని ట్రోలింగ్ చేసిన వారిని టా÷-గ్గ÷ట్ చేసినట్లు ఇదివరకే ప్రణీత్ రావు తెలిపాడు. ఇప్పటి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యేతో వివాదాలున్న శంబీపూర్ రాజుపై, కడియం శ్రీహరితో ఉన్న రాజయ్య విభేదాలపై నిఘా పెట్టామని తెలిపాడు. తాండూరు ఎమ్మెల్యేతో పట్నం మహేందర్‌రెడ్డి దంపతులకు ఉన్న విభేదాలపైనా ఓ కన్నేసి ఉంచినట్లు రాధాకిషన్ రావు వెల్లడించారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపైనా నిఘా పెట్టామన్నారు. అప్పటి బీఎస్పీ నేత ప్రవీణ్‌కుమార్, తీగల కృష్ణారెడ్డి, తీన్మార్ మల్లన్న ఫోన్లను కూడా ట్యాప్ చేసినట్లు ఒప్పుకున్నారు. వారితో పాటు కాంగ్రెస్ నేత జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డి, సరిత తిరుపతయ్యపై నిఘా పెట్టామన్నారు. జువ్వాడి నర్సింగరావు, వంశీకృష్ణ, కవ్వంపల్లి సత్యనారాయణతోపాటు ఈటల రాజేందర్, బండి సంజయ్, ఎంపీ అరవింద్ ఫాలోవర్ల ఫోన్లపై నిఘా పెట్టినట్లు రాధాకిషన్ పేర్కొన్నాడు. కొందరు మీడియా యజమానుల వాట్సప్, స్నాప్‌చాట్‌లో మాట్లాడిన వారి వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇంటర్నెట్ ప్రొటోకాల్ డేటా రికార్డులను ప్రణీత్‌రావు విశ్లేషించారని రాధాకిషన్‌రావు అంగీకరించారు. కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు అంతే కాకుండా బీఎల్ సంతోష్ ని అరెస్ట్ కనుక చేస్తే తన కూతురు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను లిక్కర్ కేసు నుంచి తప్పించవచ్చు అని అప్పటి సీఎం కేసీఆర్ భావించారని రాధాకిషన్ రావు వాంగ్మూలంలో పేర్కొన్నారు. దశాబ్ద కాలంలో కెసిఆర్ సాధించిన విజయాలు ఇవే. ఆయన అధికార దాహానికి ప్రజలు, నేతలు బలయ్యారు. తెలంగాణ ఆగమయ్యింది. అప్పులకుప్పగా మారింది. దీనికి ఆయన మూల్యం చెల్లించుకోవాల్సిందే. చేసని పత్పులపై శిక్షలు పడేలా ప్రభుత్వం చర్యలు ఉంటేనే కాంగ్రెస్‌ను కూడా ప్రజలు నమ్ముతారు.

# తెలంగాణ అంటేనే త్యాగాలు, పోరాటాలు

మొదటిపేజీ తరువాయి...

ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడారు. మేడిగడ్డ ప్రాజెక్టు వెన్నెముక ఇరిగిందని తాను ముందే చెప్పానని, గత ప్రభుత్వం నీళ్లను సముద్రంలోకి విడిచిందని, సముద్రంలో పోసిన నీళ్లకు కరెంట్ బిల్లు కట్టమని చెప్పారు. ఎన్నికల కోడ్ రాష్ట్రంలో ఉన్నందున ఫోన్ టాపింగ్‌పై సమీక్ష జరపలేదన్నారు. ఫోన్ టాపింగ్ అంశం అధికారులు చూసుకుంటు న్నారని, దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హార్డ్ డిస్కులను ధ్వంసం చేశారని, అన్నింటిపై సీబీఐ విచారణ అడిగే కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు ఫోన్ టాపింగ్‌పై సీబీఐ విచారణ ఎందుకు కోరడం లేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తాను ఫోన్ ట్యాపింగ్ చేయించడం లేదని, అలాంటి పనులు చేయనని స్పష్టం చేశారు. బ్యాకప్ డేటాకు సంబంధించిన హార్డ్ డిస్కులు ఫామ్ హౌస్‌లో ఉన్నాయో.. ఇంకా ఎక్కడ ఉన్నాయో విచారణ అధికారులు తేల్చాలని ముఖ్యమంత్రి అన్నారు. ÷ూష్ట్రంలో విద్యుత్ సమస్య, కోతలు లేవని, కొన్ని చోట్ల వర్షాల కారణంగా సదుపాయాలలో అవంతరాలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పక్క రాష్ట్రంలో పోలీసు అధికారులందరినీ కూడా ఎన్నికల సమయంలో ట్రాన్స్‌ఫర్ చేశారని, తెలంగాణలో ఎలాంటి ట్రాన్స్‌ఫర్‌లు లేకుండా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు ఎలాంటి ఆరోపణలు చేయకుండా ఎన్నికలు జరిగాయని, స్వేచ్ఛాయుత వాతావరణంలో రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించామన్నారు. ఎక్కడ కూడా అధికార దుర్వినియోగం చేశామని ప్రతిపక్షాలు సైతం ఆరోపణలు చేయలేదన్నారు.

కాగా ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ అవతరణ దినోత్సవం కార్యక్రమానికి హాజరుకావాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీకి ఆహ్వానం పంపించారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతుందన్నారు. ఈ కేసుపై ఇంకా ఎలాంటి రివ్యూ చేయలేదన్నారు. ఇటు మేడిగడ్డపై జ్యుడీషియల్ విచారణ నివేదిక తర్వాత నిర్ణయం తీసుకుంటామన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వస్తే చాలా విషయాలు చర్చించేది ఉందని చెప్పారు. కాళేశ్వరం కరెంటుబిల్లులు అన్ని సముద్రం లో వదిలిన నీళ్లల్లాంటివని విమర్శించారు. 52 టీఎంసీల నీళ్లు సముద్రం పాలు అయ్యాయని చెప్పారు.తెలంగాణ లో ఎన్నికలు పారదర్శకంగా జరిగాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ఆత్మ, ఉద్యమ స్ఫూర్తి, ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా రాష్ట్ర అధికారిక చిహ్నం తయారవుతోందన్నారు. అధికారిక చిహ్నంపై చిత్రకారులు రుద్ర రాజేశంతో సీఎం రేవంత్ రెడ్డి సోమవారం ఆయన నివాసంలో చర్చించారు. ఈ సందర్భంగా పలు నమూనాలను ఆయన పరిశీలిం చారు. తుది నమూనా ఎలా రావాలన్న అంశంపై సూచనలు చేశారు.

# ఇది ముమ్మాటికి రైతు వ్యతిరేక ప్రభుత్వమే

మొదటిపేజీ తరువాయి...

విత్తనాల కోసం బారులు తీరిన రైతన్నలపై లాఠీచార్జ్ అత్యంత దారుణం అని అన్నారు. ఇది రైతన్నలపైన ప్రభుత్వ దాడి అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఐదు నెలల్లో రాష్ట్ర వ్యవసాయ రంగం, రైతన్నల పరిస్థితి పూర్తిగా దిగజారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు నెలల్లోనే రాష్ట్రం వ్యవసాయ సంక్షోభంలో కూరుకుపోవడం ముమ్మాటికి ప్రభుత్వ పరిపాలన వైఫల్యమే అన్నారు.

రైతన్నలకు కావాల్సిన సాగునీటి నుంచి మొదలుకొని, రైతుబంధు పెట్టుబడి సహాయం వరకు, చివరికి కనీసం విత్తనాలు అందించలేని దుర్మార్గపూరిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మార్పు తెస్తాం, ప్రజా పాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ రైతన్నలపైన లాఠీఛార్జ్ పేరుతో దాడులు చేయడమే మార్పా అని కేటీఆర్ ప్రశ్నించారు. గత పది సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగం ఎలాంటి ఆందోళన పడకుండానే విత్తనాలు, ఎరువులు, 24 గంటల ఉచిత విద్యుత్తు ఇలా తమకు కావాల్సిన అన్నింటిని సాఫీగా అందుకున్నదని తెలిపారు. కేవలం 5 నెలల్లోనే పరిస్థితి పూర్తిగా తారుమారు అయిందన్నారు. ఇది పూర్తిగా ప్రభుత్వ పరిపాలన వైఫల్యం అని కేటీఆర్ మండిపడ్డారు.

రేవంత్ ప్రభుత్వం ఇప్పటికే రైతన్నలు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైంది, మరోవైపు విత్తనాలు కూడా అందించలేని నిస్సహాయ స్థితికి చేరుకుందని విమర్శించారు. ఇప్పటికైనా రాజకీయాలు పక్కన పెట్టి రైతు సమస్యలపైన దృష్టి సారించాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు వ్యవసాయ శాఖ మంత్రి రాష్ట్రంలో విత్తనాల కొరత, పంపిణీ, ప్రభుత్వ వైఫల్యంపైన వెంటనే ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి రైతన్నల కష్టాలు తొలగించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈరోజు రైతన్నల పైన లాఠీ చార్జ్ చేసిన పోలీస్ అధికారుల పైన వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతన్నలపైన ప్రభుత్వం ఇలా లాఠీ చార్జీల పేరుతో దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని, అవసరమైతే పార్టీ తరపున విస్తృతమైన నిరసనగా కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## సీఎస్ఐ చర్చి పాస్టర్లకు సన్మానం

మంథని, మే 28: సెంటనరీ కాలనీ సీఎస్ఐ చర్చిలో పాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పాస్టర్ రవికుమార్ ని, బదలిపై సూర్యాపేట వెళుతున్న పాస్టర్ కుమార్ ని సీఎస్ఐ చర్చిలో మంథని డివిజన్ పాస్టర్స్ మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్, నతానియల్, జయరాజ్, సుదర్శన్, జోసెఫ్, అశోక్, నవీన్, సామ్యూల్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

మొదటిపేజీ తరువాయి...

కర్ణాటక నుండి విత్తనాలు కొనుగోలు చేసి మహారాష్ట్ర నుండి, రామగుండం పోలీస్ కమిషనరెట్ మీదుగా కొంతమంది నిషేధిత (బిటి-3) నకిలీపత్తి విత్తనాలు అక్రమ రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు సిపి టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్ ,ఎస్సై లచ్చన్న, సిబ్బంది తో కలిసి చెన్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల బతుకమ్మ వాగు వద్ద ఐచర్ వ్యాన్ ను తనిఖీ చేయగా

16,50,000/- విలువైన 5.5 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి-3) పట్టు పడ్డాయని అన్నారు.సొల్లు పెద్దయ్య, సొల్లు హరి కుమార్,పత్తి విత్తనాలను గుంటూరు కు చెందిన సుబ్బారావు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి అమాయకపు రైతులకు ఎక్కువధరకు అమ్మటానికి తీసుకువెళ్తుండగా పట్టుపడ్డారని తెలిపారు, వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపిఎస్., అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు చెన్నూరు టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ సంజయ్, చిన్ను అగ్రికల్చర్ ఏవో గ్లాడ్సన్ పాల్గొన్నారు.

## సంపాదకీయం

బుధవారం, మే 29, 2024

# ‘రుతుస్రావ సెలవులు’ మహిళల హక్కు...!

దేశ కార్మిక చట్టాలు అనేక రకాలైన సెలవులకు సంబంధించిన నిబంధనలు కలిగి ఉన్నప్పటికీ నేటికీ మహిళలకు అత్యవసరమైన ‘రుతు స్రావ సెలవుల (మెనుస్ట్రువల్ లీవ్)’ చట్టాలను చేయడంలో తటపటాయిస్తున్నట్లు విధితమవుతున్నది. లింగ అసమానతల సమాజంలో సహజ శారీరక సమస్య అయిన “బహిష్టులు లేదా పీరియడ్స్ లేదా రుతుస్రావాలను (మెనుస్ట్రువల్ సైకిల్)” మహిళలకు మాత్రమే కేటాయించడంతో పురుష సమాజానికి ఆ సమయంలో మహిళలు పడే మహా వేదనలు అర్థం కావడం లేదు. సాధారణంగా పీరియడ్స్ సమయంలో 3 నుంచి 5 రోజుల పాటు అధిక రక్తస్రావంతో పాటు తీవ్ర కడుపు నొప్పిని అనుభవిస్తూ ఉంటారు. పీరియడ్స్ వచ్చాయని మహిళలు బహిరంగంగా చెప్పడానికి ఇష్టపడరు, చెప్పినా సమాజం దానిని చులకన భావంతో చూస్తుందని కూడా మహిళా సమాజం భయపడడం జరుగుతోంది. సాధారణంగా రుతుస్రావ నొప్పిని కడుపు నొప్పిగా కప్పిపుచ్చడానికి లేదా మరో ఇతర అనారోగ్యమని చెప్పడానికి మహిళలు ఇష్టపడతారు. ఆధునిక స్త్రీ పురుష సమాజం రుతు ఆరోగ్యం పట్ల బహిరంగంగా చర్చించడానికి, వారి బాధలను అర్థం చేసుకోవడానికి ముందుకు రావాలి. బహిష్టు సమయ బాధలను మన ఇంట్లోనా మహిళలు కూడా అనుభవిస్తున్నప్పటికీ కార్యాలయాల్లో పని చేసే మహిళలు పడుతున్న బాధలను మాత్రం చులకనగా చేసి చూడడం, అమానవీయంగా ఎగతాళిగా ప్రవర్తించడం మానుకొని బహిష్టు కాలపు సెలవుల అవసరం గూర్చి చర్చించడం సత్వర అవసరంగా భావించాలి. రుతుక్రమ సెలవుల విధానాలను కొన్ని దేశాలు అమలు చేస్తున్నప్పటికీ భారత మహిళలకు ఈ సదుపాయం కల్పించడంలో పాలకుల దృష్టి పడడం లేదు. బహిష్టు సమయంలో విధులు నిర్వహించని మహిళలకు జీతంతో కూడిన లేదా జీతం చెల్లించని సెలవులుగా కొద్ది దేశాలు తమ చట్టాలను చేసి ముందుకు సాగుతున్నాయని, ఇలాంటి దేశాల నియమనిబంధనలను చూసి భారత ప్రభుత్వం కూడా అదే విధమైన చట్టాలను చేయాలని మహిళాలోకం కోరుకుంటున్నది. ప్రసూతి సెలవుల వలె రుతుస్రావ సమయ సెలవుల వెసులుబాటును కలిపించడం ద్వారా లింగ సమానత్వ సాధనకు మరో నవ్య అడుగుగా భావించాలి. రుతుస్రావ సమయంలో మహిళలకు ‘డిస్మెనోరియా’ అనబడే తీవ్ర నొప్పి కలుగుతుంది. అధిక శాతం మహిళలు పీరియడ్స్ సమయంలో ఏకాగ్రతను హరింపజేస్తూ, సాధారణ పని తీరుకు అంతరాయాలు కలిగిస్తూ, కొన్ని అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పీరియడ్స్ సమయంలో మహిళలు భావోద్వేగ, ప్రవర్తనపరమైన సమస్యలను (ఎమోషనల్ అండ్ బిహేవియరల్ సిండ్రోమ్) ఎదుర్కొంటున్నారు. రుతుస్రావ సమయాల్లో అధిక శాతం మహిళలు ఆందోళన, ఉద్రిక్తత, అణగారిన మానసిక స్థితులు, మూడ్ స్వింగ్, ఏకాగ్రత లోపం, సామాజిక ఉపసంహరణ, నిద్ర లేమి, కడుపు నొప్పి లాంటి అనారోగ్యాలను అనాదిగా అనుభవిస్తున్నారు. రుతుస్రావ సమయంలో పాటించాల్సిన పద్ధతులను వివరించడానికి, సామాన్య మహిళలకు/బాలికలకు అవగాహన కల్పించడానికి 2014 నుంచి ప్రతి ఏట 28 మే రోజున ప్రపంచ దేశాలు “రుతుస్రావ ఆరోగ్య దినం” పాటించడం ఆనవాయితీగా మారింది. రుతుస్రావ ఆరోగ్య దినం–2024 నినాదంగా “రుతుస్రావ హిత ప్రపంచ నిర్మాణంలో ఏకమవుదాం” అనబడే అంశాన్ని తీసుకున్నారు. 2003లో ఐరాస ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సభ్య దేశాలకు సందేశమిస్తూ బహిష్టు సెలవులు మహిళల హక్కుగా భావించాలని సూచించింది. 2014 నుంచి ప్రతి ఏట 28 మే రోజున “ప్రపంచ రుతుస్రావ పరిశుభ్రత దినం” పాటించాలని డబ్ల్యూహెచ్ఓ అంగీకరించింది. 1912లోనే కేరళ రాష్ట్రంలోనే ఒక పాఠశాల విద్యార్థినులకు బహిష్టు సెలవులు మంజూరు చేయడం జరిగిందని గమనించాలి. రష్యాలో కూడా 1927కు పూర్వం రుతు స్రావ సెలవులను వర్తింపజేసినప్పటికీ 1927 తర్వాత తొలగించారు. జపాన్‌లో 1947లోనే స్త్రీలకు రుతుస్రావ సమయంలో పని రోజులుగా సెలవులను అనుమతించారు. పీరియడ్స్ కాలపు బాధలను నడవైద్యపరమైన సమస్యగా లేదా వివక్షాపూరిత చర్యగా చర్చలు కొనసాగుతున్నాయి. 2003 నుంచి ఇండోనేషియా నెలకు రెండు రోజుల బహిష్టు సెలవుల హక్కును కల్పించింది. దక్షిణ కొరియాలో రుతుక్రమ సెలవులకు అర్హత కల్పిస్తూ రుతుక్రమ సెలవులు తీసుకోనపుడు అదనపు వేతనం కూడా తెల్లిస్తున్నారు. తైవాన్, స్పెయిన్, ఇటలీ, జాంబియా లాంటి దేశాలు 1 నుంచి 3 రోజుల రుతుస్రావ సెలవులను అనుమతిస్తున్నాయి. బహిష్టు అనేది ఒక కళంక క్రియగా, మహిళలు ఆ సమయంలో అందరికీ దూరంగా, ఓ మూలన కూర్చోవాలనే అనారోగ్యకర సాంప్రదాయం, మూఢ నమ్మకాలు, సామాజిక కట్టుబాట్లు, మహిళల రుతుస్రావ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన లేమి, బహిషుల సమస్యల పట్ల చిన్న చూపు నేటికీ కొనసాగడం అత్యంత విచారకరం. సువిశాల భారతంలో 35.5 కోట్ల మహిళలు రుతుస్రావ వయస్సులో ఉన్నారని, వీరిలో 75 శాతం మహిళలు నేటికీ అపరిశుభ్ర గుడ్డలను పీరియడ్స్ సమయంలో ఉపయోగిస్తున్నారని తెలుస్తున్నది.

# ‘రుతుస్రావ సెలవులు’ మహిళల హక్కు....




దేశ కార్మిక చట్టాలు అనేక రకాలైన సెలవులకు సంబంధించిన నిబంధనలు కలిగి ఉన్నప్పటికీ నేటికీ మహిళలకు అత్యవసరమైన ‘రుతు స్రావ సెలవుల(మెనుస్ట్రువల్ లీవ్)’ చట్టాలను చేయడంలో తటపటాయిస్తున్నట్లు విధితమవుతున్నది. లింగ అసమానతల సమాజంలో సహజ శారీరక సమస్య అయిన “బహిష్టులు లేదా పీరియడ్స్ లేదా రుతుస్రావాలను (మెనుస్ట్రువల్ సైకిల్)” మహిళలకు మాత్రమే కేటాయించడంతో పురుష సమాజానికి ఆ సమయంలో మహిళలు పడే మహా వేదనలు అర్థం కావడం లేదు. సాధారణంగా పీరియడ్స్ సమయంలో 3 నుంచి 5 రోజుల పాటు అధిక రక్తస్రావంతో పాటు తీవ్ర కడుపు నొప్పిని అనుభవిస్తూ ఉంటారు. పీరియడ్స్ వచ్చాయని మహిళలు బహిరంగంగా చెప్పడానికి ఇష్టపడరు, చెప్పినా సమాజం దానిని చులకన భావంతో చూస్తుందని కూడా మహిళా సమాజం భయపడడం జరుగుతోంది. సాధారణంగా రుతుస్రావ నొప్పిని కడుపు నొప్పిగా కప్పిపుచ్చడానికి లేదా మరో ఇతర అనారోగ్యమని చెప్పడానికి మహిళలు ఇష్టపడతారు. ఆధునిక స్త్రీ పురుష సమాజం రుతు ఆరోగ్యం పట్ల బహిరంగంగా చర్చించడానికి, వారి బాధలను అర్థం చేసుకోవడానికి ముందుకు రావాలి. బహిష్టు సమయ బాధలను మన ఇంట్లోనా మహిళలు కూడా అనుభవిస్తున్నప్పటికీ కార్యాలయాల్లో పని చేసే మహిళలు పడుతున్న బాధలను మాత్రం చులకనగా చేసి చూడడం, అమానవీయంగా ఎగతాళిగా ప్రవర్తించడం మానుకొని బహిష్టు కాలపు సెలవుల అవసరం గూర్చి చర్చించడం సత్వర అవసరంగా భావించాలి. రుతుక్రమ సెలవుల విధానాలను కొన్ని దేశాలు అమలు చేస్తున్నప్పటికీ భారత మహిళలకు ఈ సదుపాయం కల్పించడంలో పాలకుల దృష్టి పడడం లేదు. బహిష్టు సమయంలో విధులు నిర్వహించని మహిళలకు జీతంతో కూడిన లేదా జీతం చెల్లించని సెలవులుగా కొద్ది దేశాలు తమ చట్టాలను చేసి ముందుకు సాగుతున్నాయని, ఇలాంటి దేశాల నియమనిబంధనలను చూసి భారత ప్రభుత్వం కూడా అదే విధమైన చట్టాలను చేయాలని మహిళాలోకం కోరుకుంటున్నది. ప్రసూతి సెలవుల వలె రుతుస్రావ సమయ సెలవుల వెసులుబాటును కలిపించడం ద్వారా లింగ సమానత్వ సాధనకు మరో నవ్య అడుగుగా భావించాలి. రుతుస్రావ సమయంలో మహిళలకు ‘డిస్మెనోరియా’ అనబడే తీవ్ర నొప్పి కలుగుతుంది. అధిక శాతం మహిళలు పీరియడ్స్ సమయంలో ఏకాగ్రతను హరింపజేస్తూ, సాధారణ పని తీరుకు అంతరాయాలు కలిగిస్తూ, కొన్ని అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. పీరియడ్స్ సమయంలో మహిళలు భావోద్వేగ, ప్రవర్తనపరమైన సమస్యలను (ఎమోషనల్ అండ్ బిహేవియరల్ సిండ్రోమ్) ఎదుర్కొంటున్నారు. రుతుస్రావ సమయాల్లో అధిక శాతం మహిళలు ఆందోళన, ఉద్రిక్తత, అణగారిన మానసిక స్థితులు, మూడ్ స్వింగ్, ఏకాగ్రత లోపం, సామాజిక ఉపసంహరణ, నిద్ర లేమి, కడుపు నొప్పి లాంటి అనారోగ్యాలను అనాదిగా అనుభవిస్తున్నారు. రుతుస్రావ సమయంలో పాటించాల్సిన పద్ధతులను వివరించడానికి, సామాన్య మహిళలకు/బాలికలకు అవగాహన కల్పించడానికి 2014 నుంచి ప్రతి ఏట 28 మే రోజున ప్రపంచ దేశాలు “రుతుస్రావ ఆరోగ్య దినం” పాటించడం ఆనవాయితీగా మారింది. రుతుస్రావ ఆరోగ్య దినం–2024 నినాదంగా “రుతుస్రావ హిత ప్రపంచ నిర్మాణంలో ఏకమవుదాం” అనబడే అంశాన్ని తీసుకున్నారు. 2003లో ఐరాస ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ సభ్య దేశాలకు సందేశమిస్తూ బహిష్టు సెలవులు మహిళల హక్కుగా భావించాలని సూచించింది. 2014 నుంచి ప్రతి ఏట 28 మే రోజున “ప్రపంచ రుతుస్రావ పరిశుభ్రత దినం” పాటించాలని డబ్ల్యూహెచ్ఓ అంగీకరించింది.

1912లోనే కేరళ రాష్ట్రంలోనే ఒక పాఠశాల విద్యార్థినులకు బహిష్టు సెలవులు మంజూరు చేయడం జరిగిందని గమనించాలి. రష్యాలో కూడా 1927కు పూర్వం రుతు స్రావ సెలవులను వర్తింపజేసినప్పటికీ 1927 తర్వాత తొలగించారు. జపాన్‌లో 1947లోనే స్త్రీలకు రుతుస్రావ సమయంలో పని రోజులుగా సెలవులను అనుమతించారు. పీరియడ్స్ కాలపు బాధలను నడవైద్యపరమైన సమస్యగా లేదా వివక్షాపూరిత చర్యగా చర్చలు కొనసాగుతున్నాయి. 2003 నుంచి ఇండోనేషియా నెలకు రెండు రోజుల బహిష్టు సెలవుల హక్కును కల్పించింది. దక్షిణ కొరియాలో రుతుక్రమ సెలవులకు అర్హత కల్పిస్తూ రుతుక్రమ సెలవులు తీసుకోనపుడు అదనపు వేతనం కూడా తెల్లిస్తున్నారు. తైవాన్, స్పెయిన్, ఇటలీ, జాంబియా లాంటి దేశాలు 1 నుంచి 3 రోజుల రుతుస్రావ సెలవులను అనుమతిస్తున్నాయి. బహిష్టు అనేది ఒక కళంక క్రియగా, మహిళలు ఆ సమయంలో అందరికీ దూరంగా, ఓ మూలన కూర్చోవాలనే అనారోగ్యకర సాంప్రదాయం, మూఢ నమ్మకాలు, సామాజిక కట్టుబాట్లు, మహిళల రుతుస్రావ వ్యక్తిగత పరిశుభ్రత పట్ల అవగాహన లేమి, బహిషుల సమస్యల పట్ల చిన్న చూపు నేటికీ కొనసాగడం అత్యంత విచారకరం. సువిశాల భారతంలో 35.5 కోట్ల మహిళలు రుతుస్రావ వయస్సులో ఉన్నారని, వీరిలో 75 శాతం మహిళలు నేటికీ అపరిశుభ్ర గుడ్డలను పీరియడ్స్ సమయంలో ఉపయోగిస్తున్నారని తెలుస్తున్నది. భారత్‌లో సహితం బహిష్టు సమస్య ఒక కళంకంగా భావించబడుతున్నది. రుతుస్రావ సమస్యలను తీసుకొని పురుషాధిక్య సమాజం మహిళాలోకాన్ని అబలుగా ముద్ర వేయడంతో లింగ వివక్ష మరింత పెరుగుతున్నట్లు తోస్తున్నది. నేటికీ భారతీయ మహిళలకు పీరియడ్స్ సమయ సెలవుల అవసరం గూర్చి సీరియస్‌గా చర్చించడం కూడా జరగడం లేదు. 1912లోనే కేరళ రాష్ట్రంలోని ఒక పాఠశాల విద్యార్థినులకు బహిష్టు సెలవులు మంజూరు చేయడం జరిగినప్పటికీ మెనుస్ట్రువల్ బెనిఫిట్స్ బిల్ ద్వారా రెండు రోజుల సెలవు మంజూరు చేయాలనే చట్టం తీసుకురావడంలో భారత ప్రభుత్వం నేటికీ సఫలం కాలేదు. 1992 నుంచి బీహార్ 2024 సాధారణ ఎన్నికల్లో తమిళనాడు డిఎంకే పార్టీ రుతుస్రావ సెలవుల సమస్యను కేంద్రం దృష్టి తెస్తామని తమ మానిఫెస్టోలో పొందుపరచడం చూస్తున్నాం. 2017, 2021ల్లో పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన రుతుస్రావ సెలవుల ప్రైవేట్ బిల్లులు చర్చలకు మాత్రమే పరిమితం అయ్యింది. డిసెంబరు 2023 వరకు ఇలాంటి బిల్ తీసుకురావడానికి ప్రభుత్వం వెనుకడుగు వేసింది. నేటి 2025 సాధారణ ఎన్నికల మానిఫెస్టోల్లో భాజపా ‘సంకల్ప పత్ర్’లోగాని, కాంగ్రెస్ ‘న్యాయ పత్ర్’లోగాని మహిళల బహిష్టు సెలవుల ప్రత్యేక ప్రస్తావణలు లేకపోవడం చూస్తున్నాం. బహిష్టు సమయంలో వృత్తి ఉద్యోగాల్లో ఏకాగ్రత కొరవడడం, ఆ సమస్య పట్ల బహిరంగంగా మాట్లాడడం, కార్యాలయాల్లో మహిళలకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేయడం కనీస అవసరంగా భావించాలి.

# బిలియనీర్ల భారత్...!



బ్రిటిష్ రాజ్యాధికారాన్ని పారదోలి ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించాలని ఆనాడు కోరుకున్న కలలన్నీ చెదిరిపోతున్నాయి. దేశంలో డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారింది.దేశ పాలనలో అవినీతిపరులు కోటీశ్వరులుగా.. మహా కోటీశ్వరులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అవినీతి విశృంఖలమై.. నేర చరిత్ర కలవారు మన పాలకులయ్యి దేశం అల్లాడిపోతుంది. ప్రజల ఆదాయాలు జాతీయ ఆదాయంలో వారి వాటా క్రమంగా తగ్గిపోతున్నది. దేశ ఆర్థిక అభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పై స్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుంది. వీరి సంపదలోని పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చింది కాదు. దేశ సహజ వనరులను దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్లకు తాయిలాలుగా ఇస్తోంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని పోర్టులలో 25 శాతం, సిమెంట్ ఉత్పత్తులలో 45 శాతం, స్టీల్ పరిశ్రమంలో 33 శాతం, టెలికాంలో 60 శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే, దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని ప్రభుత్వం అలా కాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా? ఒక పక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తున్నారు. మరో పక్క బడా బాబులు బ్యాంకులకు బకాయి పడ్డ లక్షల కోట్ల బకాయిలు మాఫీ చేస్తున్నారు. గత తొమ్మిదేళ్లలో బ్యాంకులకు బకాయిలు పడిన పెద్దలు 14.56 లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేసి కేవలం 15 శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మూడేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులకు 12కి కుదించారు. 2021–22 లో ఎఫ్‌డీఐ రూపేనా 4.37 లక్షల కోట్లు మన దేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే.. 2022–23 సంవత్సరంలో మన దేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థను ఎలా దెబ్బతిస్తున్నాయో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల పతనం చూస్తే తెలుస్తుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్న ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. 1944లో బాంబే ప్లాన్ ప్రకారం.. స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ సహాయంతో పరిశ్రమ నెలకొల్పి పారిశ్రామికీకరణ జరపాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం తొలి రోజుల్లో సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించాలని.. మన పాలకులు భారత రాజ్యాంగాన్ని రాసుకుని ప్రభుత్వమే అనేక సంస్థలను స్థాపించి సంక్షేమ రాజ్యం బాట పట్టించింది. కానీ నేడు విదేశీ పెట్టుబడులతో స్టాక్ మార్కెట్లో నిధులు కలిసి దేశాన్ని బిలినీయర్ల రాజ్యంగా మారుస్తున్నారు. స్వదేశీ విదేశీ పెట్టుబడి వర్గాల ప్రయోజనాల రక్షణకు భారీగా సబ్సిడీలు కల్పించి ప్రజా బహుళ ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారు.

1991లో ఆర్థిక మంత్రి హోదాలో ఉన్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రపంచ బ్యాంకులో 8 ఏళ్ల పాటు పనిచేసిన అనుభవంతో యూపీఏ ప్రభుత్వ హయాంలో లైసెన్సులపై ఆంక్షలను ఎత్తివేసి గుత్త సంస్థల నిరోధక చట్టాన్ని నామరూపాలు లేకుండా చేశారు. దేశీయ ఆర్థిక వ్యవస్థ తాళాలను, తాళం చెవులతో సహా విదేశీ గుత్త సంస్థలకు వీరి నీడలో ఎదుగదలుచుకున్న స్వదేశీ పారిశ్రామిక గుత్త సంస్థలకు పాలకులు అప్పగించారు. మేము మీ కన్నా గొప్ప దేశభక్తులమని ఎన్డీఏ ప్రభుత్వం దేశాన్ని బిలినియర్ల రాజ్యంగా మారుస్తున్నది . ప్రస్తుతం దేశంలో 200 మంది బిలియన్లు ఉన్నారు.. అమెరికా చైనా తర్వాత ఎక్కువ మంది బిలియనీర్లు ఉన్న దేశం మనదే. ప్రభుత్వం ప్రజల నుండి గడిస్తున్న ఆదాయం ఎవరి ప్రయోజనాల కోసం కార్పొరేట్ రంగానికి సబ్సిడీలు ఇచ్చేందుకేనా? ఉచితంగా భూములు కేటాయింపు వడ్డీ లేని రుణాలు ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాలు చౌకరేట్లకు సహజ వనరుల అమ్మకాలు ఇవన్నీ ఎవరి కోసం? ఇక ప్రభుత్వాలు ఎందుకు? ప్రభుత్వ స్థానాన్ని ప్రైవేటు కార్పొరేట్ రంగం మెల్లగా అనుభవిస్తున్నది. రాజ్యాంగాన్ని రాసుకున్నది సర్వ సమానత్వాన్ని కోరుకునేది ఇందుకేనా? మార్చి 2024 లో వరల్డ్ ఇన్ క్వాలిటీ ల్యాబ్ అనే గ్లోబల్ పరిశోధన సంస్థ వారు భారత్ బిలినీయర్ల రాజ్యం వైపుగా పరుగులు తీస్తున్నదని తెలియజేసినారు. బ్రిటిష్ రాజ్యం నుంచి బిలియనీర్లు రాజ్యాంగ భారత్ పరిణామం చెందుతున్నదని తెలిపారు. మన దేశంలో ఉన్నత ఆదాయ వర్గం వారు ఒకే ఒక శాతం ఉన్నప్పటికీ దేశంలోని జాతీయ ఆదాయంలో 22.6% పొందగలుగుతున్నారు.

# సెల్‌ఫోన్ బడిపిల్లలను నాశనం చేస్తుందా....!



దూరం ఉన్నవాళ్లు మాట్లాడుకోవడానికి పుట్టిన మొబైల్ ఫోన్ ఇప్పుడు బహుళ ప్రయోజనకారి అయిపోయింది. సెల్‌ఫోన్ ఇప్పుడు ఒక బ్యాంక్, ఒక కెమెరా, ఒక పోస్టాఫీస్, సినిమా తెర, ఒక పాటల పెట్టి, ఒక రెడియో, ఒక టీవీ, మరోక సోషల్ మీడియా ఫ్లాట్‌ఫాం, ఇలా ఒకటేమిటి ఇందులో లేనిది ఏమి లేదు. ఇది లేకుండా ఎవరికైనా ఒక్క నిమిషం కూడా ఎల్లని స్థితి అన్ని వర్గాల వారికి దాపురించింది. అన్ని పనులు అందులోనే ఉండేవరకు సెల్ రహితంగా జీవించలేని స్థితి వచ్చింది. దీంతో ఎన్నో లాభాలు ఉన్నప్పటికీ.. మరెన్నో నష్టాలు ఉన్నాయి. పెద్దవాళ్లకు సరేసరి బడిపిల్లలను ఫోన్ వెంటాడుతుంది. ఐదు పది పదిహేను ఏండ్ల పిల్లలకు ఫోన్ చూడటం అలవాటై వదిలి ఉండటం లేదు. ఎండాకాలం సెలవుల్లో ఇతర సమయాల్లో ప్రతి అబ్బాయి లేదా అమ్మాయి సెల్‌ఫోన్ తీసుకుని అందులో గేమ్స్ అడుతున్నారు. బీటీఎస్, బ్లాక్ పిక్ మ్యూజిక్ బాండ్ ఆల్బమ్స్ చూస్తున్నారు. కొందరు ఇన్ స్టాలో రీల్స్ చేస్తున్నారు. పిల్లలకు కొరియాకు చెందిన మ్యూజిక్ గ్రూప్ క్రియేట్ ఉన్నది. ఇట్లా తల్లి దగ్గర తండ్రి దొరుకుతే తన దగ్గర లేదా అమ్మమ్మ తాతల దగ్గర స్మార్ట్ ఫోన్ మెల్లిగా తీసుకని దూరం కూచొని గంటలకు గంటలు ఫోన్‌లో ఈ ఆటలు ఆడుతున్నరు. వద్దని నివారిస్తే ఎవరూ వినడం లేదు. పైగా పెద్దల మీదనే మర్లపడుతున్నారు. ఇదొక మ్యానియా అయింది. నిజానికి ఈ తరం పిల్లలు మైదానంలో క్రీడల్లో పాల్గొనాల్సి ఉంది. లేదా కళాసాహిత్య రంగాల్లో రాణించాల్సి ఉంది. కానీ ఏడ చూసిన ఎవరిఇళ్లు చూసినా పిల్లలు సెల్‌ఫోన్‌లో తలపెట్టి పైకి తీస్తలేరు. ఇదంతా కరోనా కాలం తర్వాత ఆన్‌లైన్ క్లాస్‌ల ద్వారా పిల్లలకు అబ్బిన జబ్బు. పిల్లల మెడలు వంచి గంటలకు గంటలు చూసి చూసీ మెడ వెనకు ఉబ్బెత్తుగా అయి నొప్పులు లేస్తున్నాయి.

# మోడీనీ 'పరమాత్మ పంపించాడట'!



**దేవ్‌రియా (యుపి):** కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ మంగళవారం ప్రధాని నరేంద్ర మోడీపై మరొక సారి విరుచుకుపడ్డారు. పారిశ్రామికవేత్తలు గౌతమ్ అదానీకి, ముఖేష్ అంబానీకి సాయం చేయడానికే ప్రధాని మోడీని ఆయన 'పరమాత్మ (భగవంతుడు)' పంపాడని రాహుల్ ఆక్షేపించారు. తనను 'భగవంతుడు పంపాడు' అని ప్రధాని మోడీ ఒక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యకు రాహుల్ అలా స్పందించారు. రాహుల్ గాంధీ యుపి దేవ్‌రియాలో ఒక ర్యాలీలో ప్రసంగిస్తూ, మోడీని భగవంతుడు రైతులు, కూలీలకు సేవ చేయడానికి పంపలేదని అన్నారు. 'ప్రతి ఒక్కరూ జీవసంబంధం ఉన్నవారు. కాని నరేంద్ర మోడీజీ జీవసంబంధం ఉన్నవారు కాదు. అంబానీ, అదానీలకు సాయం కోసం ఆయనను పరమాత్మ పంపాడు. కానీ పరమాత్మ ఆయనను రైతులు, కూలీలకు సాయం కోసం పంపలేదు' అని రాహుల్ గాంధీ అన్నారు. 'మోడీ వాలె పరమాత్మ' అని ప్రధాని మాట్లాడుతున్నారని రాహుల్ అన్నట్లు 'ఏఎన్ఐ' తెలిపింది. 'పరమాత్మ ఆయనను పంపినట్లయితే, ఆయన నిరుపేదలు, రైతులకు సాయం చేసి ఉండేవారు. యెహ్ కైసే పరమాత్మ హైం? యెహ్ నరేంద్ర మోడీజీ వాలె పరమాత్మ హైం. (ఈయన ఏ రకం భగవంతుడు? ఈయన పిఎం మోడీ భగవంతుడు)' అని రాహుల్ వ్యాఖ్యానించారు. తాను అగ్నిపథ్ పథకాన్ని చించివేసి చెత్తబుట్టలో పడవేస్తానని రాహుల్ ర్యాలీలో వాగ్దానం చేశారు. ఇండియా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యా సంస్థల్లో రిజర్వేషన్‌పై 50 శాతం పరిమితిని అంతం చేస్తుందని ఆయన చెప్పారు. ఇండియా కూటమి రాజ్యాంగాన్ని కాపాడుతుందని రాహుల్ స్పష్టం చేశారు.

## మళ్లీ నితీష్ మనసు మారవచ్చేమో!...


# తేజస్వి యాదవ్ వ్యంగ్యాస్త్రాలు



**పాట్నా:** తన మాజీ బాస్, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై ఆర్‌జెడి అధినేత, మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. జూన్ 4న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత మరోసారి రంగులు మార్చేందుకు ఆయన(నితీష్) సిద్ధపడతారని తేజస్వి వ్యాఖ్యానించారు. మంగళవారం నాడిక్కడ ఆయన విలేకరులతో మాట్లాడుతూ..జూన్ 4 తర్వాత తన పార్టీని కాపాడుకునేందుకు, వెనుకబడిన తరగతుల రాజకీయాలను రక్షించుకునేందుకు మా అంకుల్(నితీష్) దేనికైనా తెగిస్తారు. ఆయన ఎటువంటి పెద్ద నిర్ణయమైనా తీసుకుంటారు అని ఎద్దేవా చేశారు. గత దశాబ్ద కాలంలో నితీష్ కుమార్ ఐదుసార్లు కూటములను మార్చారు. చివరిసారి ఎన్‌డిఎతో చేతులు కలిపిన తర్వాత ఇదే చివరిదని కూడా ఆయన చెప్పారు. ఒకసారి బిజెపి కూటమితో, మరోసారి ప్రతిపక్ష కూటమితో ఇలా పలుసార్లు అటుఇటు జతకట్టిన నితీష్ కుమార్ గెలుపు గుర్రాల వైపే ఉండడం పలువురిని ఆశ్చర్యపరుస్తోంది. ఈ ప్రస్తుత లోక్‌సభ ఎన్ని షయాన్నే తేజస్వి తన వ్యాఖ్యల ద్వారా వ్యక్తం చేశారు. కాగా..ప్రస్తుత లోక్‌సభ ఎన్నికలలో మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, బీహార్‌లో ఇండియా కూటమికి, ఎన్‌డిఎ కూటమికి మధ్య హోరాహోరీ పోరు జరుగుతోంది. గత సార్వత్రిక ఎన్నికలలో నితీష్ కుమార్‌కు చెందిన జెడియు, చిరాగ్ పాశ్వాన్‌కు చెందిన లోక్‌జనశక్తి పార్టీ ఎన్‌డిఎ కూటమిలోనే ఉండి బీహార్‌లోని 40 స్థానాలలో ఒకటి మినహాయించి మిగిలిన స్థానాలన్నిటినీ కైవసం చేసుకున్నాయి. అయితే ఈసారి పరిస్థితి భిన్నంగా ఉండవచ్చని రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు..

# మిజోరాంలో 10 మంది మృతి



మిజోరాంలో భారీ వర్షాలు కురుస్తున్నయి. ఎడతెరిపి లేకుండా వడుతున్న వానలకు ఐజ్వాల్ శివార్లలో ఓ రాతి క్వారీ కుప్పకూలి 10 మంది మరణించారు. మరికొంతమంది శిథిలాల క్రింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. వెంటనే పోలీసులతోపాటు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలంలో సహాయక చర్యలు చేపట్టారు. ఐజ్వాల్ పట్టణం దక్షిణ శివార్లలోని మెల్తుమ్, హ్లిమెన్ మధ్య ప్రాంతంలో మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో పలువురు తప్పిపోయినట్లు పోలీసులు తెలిపారు. వర్షం కురుస్తుండడంతో సహాయక చర్యలు నెమ్మదిగా కొనసాగుతున్నాయి.

ఈ ఘటనలో ప్రాణనష్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో రెమాల్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. తుపాను హెచ్చరికల దృష్ట్యా.. రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలకు రెడ్ అలర్ట్, ఉత్తర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. హంథర్ వద్ద జాతీయ రహదారి 6పై కొండచరియలు విరిగిపడటంతో ఐజ్వాల్ నుంచి ఇతర ప్రాంతాలకు రవాణమార్గాని అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. ఇక, నదుల నీటి మట్టాలు కూడా పెరుగుతున్నాయని.. నదీతీర ప్రాంతాల్లో నివసించే చాలా మంది ప్రజలను ఖాళీ చేయించినట్లు మిజోరాం డిజిపి వెల్లడించారు.

## ఐసీఐసీఐ, ఎస్ బ్యాంక్‌కు ఝలక్ ఇచ్చిన ఆర్బీఐ.. భారీ జరిమానా

**న్యూఢిల్లీ:** ప్రైవేట్ రంగ బ్యాంకులైన ఎస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపించింది. రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాలను పాటించడంలో విఫలమైన కారణంగా రెండు బ్యాంకులపై చర్యలు చేపట్టింది. ఈ మేరకు ఐసీఐసీఐ బ్యాంక్ కు రూ.కోటి, ఎస్ బ్యాంక్ కు రూ.91 లక్షల భారీ జరిమానా విధించింది. మార్చి 31, 2022 నుంచి బ్యాంకు ఆర్థిక పరిస్థితులపై ఆర్‌బీఐ తనిఖీలు నిర్వహించింది. ఈ క్రమంలో ఆర్‌బీఐ మార్గదర్శకాలను పాటించడంలో ఐసీఐసీఐ బ్యాంక్ విఫలమైనట్లు తేలింది. ప్రాజెక్టు రిపోర్టులు, ఆర్థిక పరిస్థితులను పరిశీలించకుండానే పలు సంస్థలకు టర్మ్‌లోన్‌లు ఇచ్చినట్లు గుర్తించింది. ఈ మేరకు బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 1949లోని పలు నిబంధనల ప్రకారం ఐసీఐసీఐ బ్యాంకుపై చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఐసీఐసీఐ బ్యాంక్‌కు రూ.కోటి జరిమానా విధించింది. అదేవిధంగా.. కస్టమర్ సర్వీస్, అంతర్గత, కార్యాలయ ఖాతాలకు సంబంధించిన మార్గదర్శకాలను ఉల్లంఘించిన కారణంగా ఎస్‌బ్యాంక్‌కు రూ.91 లక్షలు ఫైన్ వేసింది.

# ఏపీలో 144 సెక్షన్....

## ఎన్నికల సంఘం కీలక నిర్ణయం



అమరావతి: ఎన్నికల కౌంటింగ్‌కు సమయం దగ్గర పడుతున్న కొద్దీ ఉత్కంఠ పెరిగిపోతోంది. అందరి సందేహాలు, పార్టీ అంచనాలు, గెలుపు లెక్కలు తేలే సమయం వచ్చేస్తోంది. ఎవరు గెలుస్తారు అనే ప్రశ్న ఓవైపు ప్రజలను, నేతలను గ్రిల్ చేస్తుంటే కౌంటింగ్ సజావుగా ఎలా జరపాలనే సందేహం అధికారులను వేధిస్తోంది. కాగా, రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి గందరగోలం, గొడవలు, ఎర్పడకుండా.. విధ్వంసాలు జరగకుండా రాష్ట్రంలో ఎన్నికల సంఘం పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తుంది. ఈ నేపథ్యంలోనే ఈసారి కేంద్ర బలగాలను భారీగా మోహరిస్తున్నారు. కేంద్ర బలగాలు ఉన్న ప్రాంతంతోపాటు మిగతా ప్రాంతాలపై కూడా ఎన్నికల సంఘం నజర్ పెట్టింది. అందుకే లెక్కింపు రోజున ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 144 సెక్షన్ వధిస్తున్నట్టు ప్రకటించింది. ఆ రోజు ప్రజల రోజు వారి పనులకు ఆటంకం లేకుండా చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇప్పటికే రాష్ట్రంలో జూన్ ఆరో తేదీ వరకు ర్యాలీలు, ఊరేగింపులపై నిషేధం ఉంది. అదే టైంలో బాణాసంచాపై కూడా ఆంక్షలు పెట్టారు. జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపు కోసం 20కంపెనీల బలగాలను బందోబస్తు కోసం ఆంధ్రప్రదేశ్‌లోకి దింపుతోంది ఎన్నికల సంఘం. ఇప్పటికే ఘర్షణలతో హీటెక్కిన పల్నాడు, చంద్రగిరి, తాడిపత్రితో పాటు ఇతర సమస్యాత్మక ప్రాంతాల్లో ఈ బలగాలను మోహరించబోతున్నారు. ఆయా ప్రాంతాల్లో అణువణువూ గాలించి అనుమానితలను అదుపులోకి తీసుకోనున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోనున్నారు. ఇక ప్రస్తుతం పోలీసు శాఖ, ఇతర అధికారులు, సిట్ బృందాల ఆధ్వర్యం చేపట్టిన చర్యలు కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ఎన్నికల ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా తెలిపారు. పోలింగ్ తర్వాత కొన్ని ప్రాంతాల్లో అల్లర్లు జరిగాయని కేంద్ర బలగాల రంగ ప్రవేశంతో పరిస్థితి అదుపులోకి వచ్చాయని తెలిపారు. ప్రస్తుతం ప్రజలు ప్రశాంతంగా తిరుగుతున్నారని ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేదని వివరించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యి... ఎన్నికల కోడ్ తొలగిపోయే వరకు ఇదే పరిస్థిత కొనసాగించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్టు మీనా వెల్లడించారు.

# మరో మహమ్మారిని ఎదుర్కోక తప్పదు..!

## హెచ్చరించిన బ్రిటన్ ప్రభుత్వ మాజీ సలహాదారు



**న్యూఢిల్లీ :** కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తూనే ఉన్నది. కొత్త కొత్త రూపాలను మార్చుకుంటూ పంజా విసురుతున్నది. మొన్నటి వరకు శాంతించిన వైరస్ మళ్లీ జడలువిప్పుతున్నది. ఇటీవల సింగపూర్ సహా పలు దేశాల్లో కేసులు పెరగడం సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. ఈ క్రమంలోనే బ్రిటన్ ప్రభుత్వ మాజీ ప్రధాన సలహాదారు సర్ పాట్రిక్ వాలెన్స్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరోనా తరహా మరో సంక్షోభాన్ని మానవాళి ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. కరోనావైరస్ మహమ్మారి భయంకరమైన అనుభవాల నుంచి ప్రపంచం బయటపడిందని.. అదే తరహా సంక్షోభం ఎదుర్కోవడం 'ఖచ్చితంగా అనివార్యం' అన్నారు. ఈ దిశలో అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన ప్రపంచదేశాలకు పిలుపునిచ్చారు. సంక్షోభం ఎదురైన సమయంలో తక్షణమే స్పందించేందుకు అవసరమైన ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని సూచించారు. అవసరమైన స్థాయిలో వైద్య పరీక్షల నిర్వహణ సామర్థ్యం, టీకాలు, చికిత్సలు అన్ని అందుబాటులో ఉంచుకోవాలని.. దాంతో లాక్‌డౌన్, సోషల్ డిస్టెన్స్ తదితర వంటి కఠిన చర్యలు అవసరం ఉండబోదన్నారు. 2021లో తాను చేసిన సూచలన్నీ 2023 నాటికి అనేక దేశాలు మరచిపోయాయన్నారు. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. సైనిక అవసరాల విషయంలో ఎలా అప్రమత్తమై ఉంటామో.. సంక్షోభం కట్టడి చర్యలకు సైతం అంతే ప్రాధాన్యం ఇవ్వాల్సిందేనన్నారు. యుద్ధంతో నిమిత్తం లేకుండా ఆర్మీ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లుగానే సంక్షోభ నివారణ వ్యవస్థలపై దృష్టి పెట్టాలని సూచించారు. సంక్షోభ సమయంలో వివిధ దేశాలు కలిసికట్టు చర్యలు తీసుకునేలా ఒప్పందం కుదుర్చుకునేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ చొరవ తీసుకోవాలని పాట్రిక్ వాలెన్స్ పిలుపునిచ్చారు.

# వెయ్యి రూపాయల బిర్యానీ తిన్నందుకు..

# లక్ష రూపాయల ఆస్పత్రి బిల్లు కట్టాల్సి వచ్చింది!



**షాద్‌నగర్:** పెళ్లి రోజు కదా అని హొటల్‌కు వెళ్లి బిర్యాని తినడమే ఆ కుటుంబం చేసిన పాపమైంది. సరదాగా మండి బిర్యాని తింటే.. హోటల్‌లో సరైన నాణ్యత ప్రమాణాలు వాడకపోవడం వల్ల కాస్త ఫుడ్ పాయిజనింగ్‌కు దారి తీసింది. ఒకరి తర్వాత ఒకరు వాంతులు, విరోచనాలు చేసుకుని ఆస్పత్రిలో చేరేలా చేసింది. వాళ్లు తిన్నది వెయ్యి రూపాయల బిర్యానీ అయితే.. ఆస్పత్రిలో లక్ష రూపాయలు కట్టే పరిస్థితి తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. షాద్‌నగర్ మండలం అప్పరెడ్డిగూడ గ్రామంలో కావలి నరేందర్ నివసిస్తున్నాడు. ఈ నెల 22న తన పెళ్లి రోజు కావడంతో కుటుంబసభ్యులతో కలిసి షాద్‌నగర్‌లోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్‌కు వెళ్లాడు. అక్కడ అందరూ కలిసి మండి బిర్యాని తిన్నారు. కాసేపు అక్కడే సరదాగా గడిపి రాత్రికి ఇంటికి చేరుకున్నారు. అయితే ఇంటికి వెళ్లాక ఒకరి తర్వాత అస్వస్థతకు గురయ్యారు. అందరికీ వాంతులు, విరేచనాలు అయ్యాయి. దీంతో నరేందర్‌తో పాటు అతని భార్య మంగమ్మ, కుటుంబసభ్యులు దీక్షిత, తన్విక, అనిరుధ్, అభిలాష్, జ్యోత్స్న, సాయి శ్రీకర్ సహా మొత్తం ఎనిమిది మందిని శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారందరూ అక్కడే చికిత్స పొందుతున్నారు. వీరిలో రేందర్‌కు రక్తపు వాంతులు, విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. కాగా, వారికి పరీక్షలు నిర్వహించిన వైద్యులు కలుషిత ఆహారం తినడం వల్లే అనారోగ్యం పాలయ్యారని తెలిపారు. దీనిపై కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నారు. వెయ్యి రూపాయలు ఖర్చు చేసి బిర్యాని తింటే.. ఆస్పత్రిలో లక్ష రూపాయల బిల్లు అయ్యిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాకతీయ తోరణం రాచరిక పోకడనట..!

## రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్:** ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా రాష్ట్ర అధికారిక చిహ్నంలో కాకతీయ కళాతోరణం ఉండదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్న సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. తెలంగాణలో పరిపాలన పిచ్చోడి చేతిలో రాయిలాగా మారింది అని కేటీఆర్ విమర్శించారు. ప్రముఖ కళాకారుడు అలె లక్ష్మణ్ తయారు చేసిన రాష్ట్ర రాజముద్రలో తెలంగాణ చరిత్రకి, సాంస్కృతిక వారసత్వానికి, గంగా-జమునా తెహజీబ్‌కి ప్రతీకలైన కాకతీయ తోరణం, చార్మినార్ ఉంటే అది రాచరిక పోకడనట అని కేటీఆర్ మండిపడ్డారు. కానీ రాష్ట్ర గీతంలో మాత్రం అదే చార్మినార్ గురించి "గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్" అని పాడుకోవాలి. "కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప" అని అదే రాచరిక పరిపాలన గురించి ప్రస్తుతించాలి. అసలు ముఖ్యమంత్రికి గాని, ఆయన మంత్రిమండలిలో ఒక్కరికైనా రాష్ట్రగీతంలో ఏమున్నదో తెలుసా..? అని కేటీఆర్ నిలదీశారు.